

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 296 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 23, సెప్టెంబర్ 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ప్రజాధనం పన్నులు మాఫీ



● సంపన్నుల పన్నుల మాఫీలకు సదవకాశం ● ఉన్నోళ్ల అప్పులన్నీ మాఫీ చేయబడును ● ధనికుల ఆర్థిక భారం తీర్చబడును ● బ్యాంకుల రుణాలు మాఫీ చేయబడును ● ప్రజా పాలనలో ప్రజలకు రక్షణ లేదు ● వేల కోట్ల రూపాయలను దుబారగా మాఫీ చేస్తున్నారు ● పేదలను అణచివేస్తున్నారు ప్రశ్నిస్తే మహిళలచే కేసులు పెట్టిస్తున్నారు ● పరిశ్రమల యజమానులు సకాలంలో పనులు చెల్లిస్తున్నారా ● రాష్ట్ర ఖజానాను సంపన్నులకు ధారాధత్తం చేస్తున్నారు ● పేద విద్యార్థుల ఫీజులకు పైస చెల్లించింది లేదు ● డాక్టర్ బరిగెల శివ




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పేద ప్రజలను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ఒకవైపు పేద ప్రజలు నిత్యవసరాల సదుపాయాలు తీర్చుకోలేక అల్లాడుతూ అలమటించిపోతుండగా ప్రభుత్వ మాత్రం వాటిని పట్టించుకోకుండా సంపన్నులకు బ్యాంకుల రుణాలను మాఫీ చేసే ప్రక్రియలో లీనమైపోయారన్నారు.ప్రజాధనాన్ని వేల కోట్ల రూపాయల్లో ఎంత సునాయసంగా కోల్ల కొడుతున్నారో తెలంగాణ ప్రజలారా ఒక్కసారిగా ఆలోచించండని గుర్తుకు చేశారు.పేద విద్యార్థులు చదువుకుంటున్న చదువులకు ఒక్క పైసా బకాయిలు చెల్లించలేని ప్రభుత్వం ఆరోగ్యశ్రీ లాంటి పథకాన్ని ఆగం చేసే కుట్రలో ప్రభుత్వం 108 సౌకర్యాలను నిలిపివేసే విధంగా కుట్రలు చేస్తుందన్నారు.సాధారణ రైతులు సాధన ప్రజలు బ్యాంకుల నుండి రుణాలు పొందుకున్న సందర్భాలలో ఒక్క ఇఎంఐ ఆలస్యం అవుతున్న సందర్భంలో బ్యాంకుల మేనేజర్లు ప్రైవేట్ బ్యాంకుల యజమానులు నోటీసుల మీద నోటీసులు పంపిస్తూ కేసుల మీద కేసులు చేస్తూ ఎన్నో రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలను లక్షల సంఖ్యలో రాష్ట్రంలో చూడగలమన్నారు.రుణమాఫీ కోసం డబ్బులు తీసుకున్న సాధారణ రైతులను లక్షల సంఖ్యలో కేసులలో ఇరికించి రైతుల అకౌంట్స్ లలో మైనస్లతో కూడిన డబ్బులను వసూళ్లు చేశారన్నారన్నారు.అంతటి కఠిన తరాన్ని ప్రదర్శించిన బ్యాంక్ మేనేజర్లు ఒక్క మాటతో వేల కోట్ల రూపాయలను ఎలా మాఫీ చేయగలుగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. బ్యాంకు మేనేజర్ ఉద్యోగం అంటే సాధారణమైనదని కాదని తెలిసినప్పటికీ సామాన్య ప్రజలను సాధారణ రైతులను ముప్పుపితిప్పలబెడుతూ సంపన్నుల రుణాలను ఇంత చక్కాగా మాఫీ చేయడానికి ఏ చట్టంలోని విధానము అవలంబిస్తున్నారో ఇటు ప్రభుత్వాలు,ప్రభుత్వ ఉన్నత అధికారులు అటు బ్యాంకు మేనేజర్లు యావత్ తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు.చూడ చక్కని తీయ్యటి మాటలతో

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## మేడారంలో మంత్రి సీతక్క పర్యటన

ములుగు జిల్లా జై భీమ్ న్యూస్



సీఎం రేవంత్ రెడ్డి మంగళ వారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో పర్యటించనున్నారు. మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభారిష్ లతో కలిసి సందర్శించారు. మంగళ వారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సమ్మక్క సారలమ్మ దేవాల యాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యా య, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్, జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంక టేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ 1 బి వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అభ్యంతరం

5



భూములు, ఆస్తుల ధరలు బూమ్!

వచ్చే నెల నుంచే కొత్త విలువలు అమల్లోకి?

ఆదాయం పెంపే లక్ష్యంగా రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు

ఖాళీ స్థలాల విలువలు 150 శాతం మేరకు పెరిగే చాన్స్


అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువలు కూడా 50 శాతం పెరుగుదల

వ్యవసాయ భూముల కనీస విలువ ఎకరం రూ.3 లక్షలుగా ఖరారు

విలువల సవరణ కోసం సబ్ రిజిస్ట్రార్లకు ప్రత్యేక ఫార్మాట్ పంపిన ప్రభుత్వం

## భూములు, ఆస్తుల ధరలు బూమ్!

7





## సింగరేణి కార్మికుల కష్టానికి, వారి శ్రమకు, వారి త్యాగాలకు వెలకట్టలేం

### సీఎం రేవంత్ రెడ్డి

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

సింగరేణి తెలంగాణకు ఒక మణిహారం. ఆ కార్మికుల సంక్షేమ మా బాధ్యత. ఆ బాధ్యత నెరవేర్చే క్రమంలో బోనస్ ప్రకటించాం. సింగరేణిని లాభాల బాటలో నడిపించడంలో కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారు. అందుకే సింగరేణి లాభాలలో కార్మికులకు వాటాలు పంచాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సింగరేణి మొత్తం ఆదాయం రూ.6394 కోట్లు. ఇందులో రూ.4034 కోట్లు భవిష్యత్ పెట్టుబడులకు కేటాయించాం. రూ. 2360 కోట్లు నికర లాభాలు వచ్చాయి. అందులో 34 శాతం రూ.819

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ప్రజాధనం 'పన్నులు' మాఫీ

మొదటి పేజీ తరువాయి

జనాలను మోసగిస్తూ ప్రజా సొమ్మును విచ్చలవిడిగా కాజేస్తూ విధ్వంసాలకు పాల్పడుతూ ఉండడమే కాకుండా సంపన్నుల రుణాలను సునాయాసంగా తీర్చేస్తున్నారన్నారు.ఇంచుమించు ఒక్కదఫ రైతు రుణమాఫీ తీర్చినంత డబ్బును గాయత్రి, లియో పరిశ్రమలకు 7,681 వేలకోట్ల రూపాయలను ఉన్నపాటుగా రుణాలు మాఫీచేసి చేతులు దులిపేసుకోవడం ప్రభుత్వం గొప్పతనంల అనుకుంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఖజానా నుండి ఖర్చు చేస్తున్న ప్రతి పైసా పేద ప్రజల రక్తం చెమట బిందువుల్లా చేసుకొని పన్నుల రూపంలో చెల్లిస్తున్న సొమ్మని దానిని ప్రభుత్వంగానీ ప్రభుత్వ అధికారులు గానీ ప్రభుత్వానికి చెందిన ప్రజాప్రతినిధులు గాని దుబారాగా, వృధాగా,నిర్లక్ష్యంగా ఖర్చు చేస్తే మూల్యం అంతకన్నా రెట్టింపు స్థాయిలో చెల్లించుకోవలసి వస్తుందని ఒక్కసారిగా హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంచుమించు పెద్ద పెద్ద పరిశ్రమలు మున్సిపల్ పన్నులను వేల కోట్ల రూపాయల్లో ఎగ్గొడుతున్నారని వారందరి పన్నులు వసూలు చేయడానికి మున్సిపల్ శాఖలకు అధికారాలు లేవా అంటూ నిలదీశారు.సామాన్యుల నైతే చెరపట్టుకుపోయి పన్నులు వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు బహుళ భవనాల నిర్మాణాల యజమానుల దగ్గర పన్నులను ఎందుకు వసూళ్ళు చేయడం లేదని నిలదీశారు. సంపన్నులకు బ్యాంకుల రుణాలు మాఫీ చేయడం ప్రభుత్వానికి తగునా అంటూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలను బంగాళా ఖాతంలో కలపడానికి ప్రజలు కూడా అంతే కసితో ఆతృతగా ఎదురు చూస్తున్నారన్నారు.ప్రభుత్వాలు ఏది చేసినా చెల్లుబాటు అవుతుందిలే అని అనుకోవడం పచ్చి అబద్ధం అన్నారు.వేలకోట్ల రూపాయలు దుబారగా మాఫీ చేస్తున్నారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు.ఒకవైపు పరిశ్రమల పన్నులను వదిలేస్తూ సంపన్నులను అప్పులను పన్నులను కట్టనివ్వకుండా సహాయపడుతూ సామాన్యులు సాధారణ ప్రజలు చెల్లించాల్సిన చిన్న కారు పన్నులను మాత్రం కేసులు పెట్టైనా వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు.ఇదెక్కడి విద్యాసమో తెలియదు గాని తెలంగాణ సంపదను విచ్చిన్నం చేస్తూ తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని తెలంగాణ ప్రభుత్వం దగ్గర నిధులు లేవని అబద్ధపు ప్రచారాలను ప్రజలపై రుద్దుతున్నారన్నారు.ఒకవైపు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని తెలుపుతూనే వేలకోట్ల రూపాయలను రుణాలు మాఫీ చేయడం ఎంత సిగ్గుకరమన్నారు.పరిశ్రమల బోర్డులను పార్టీలవైపు మారిస్తే చాలు అన్ని మాఫీ చేయబడతాయి అనే విధంగా ప్రభుత్వం తీరు స్పష్టంగా వెల్లడవుతుందన్నారు.సాధారణ ప్రజలు సామాన్య ప్రజలు కరుడుగట్టిన బాధలు అనుభవిస్తుంటే ధనికులకు వేలకోట్ల రూపాయలు ఎలా కట్టబెడతారంటూ ప్రశ్నించారు.పన్నులు చెల్లించింది లేదు ప్రభుత్వానికి అండగా నిలిచింది లేదు అప్పుల కూర్పులను అలవోకగా మాఫీ చేస్తుండడం ప్రభుత్వ గొప్పతనమా అని నిలదీశారు.తెలంగాణ రాష్ట్ర సంపద ఎవరి పైసా ఎవరు ఖర్చు చేస్తున్నారో తెలియనివ్వకుండా పరిపాలిస్తున్నార న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైన సంపన్నుల భవనాలు ఉంటుండగా వాళ్ళు చెల్లించాల్సిన మున్సిపల్ శాఖల పన్నుల రుణాలు ప్రభుత్వం దగ్గర లీజుకు తీసుకున్న అప్పులు ఎంతమంది దగ్గర వసూలు చేస్తున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పైసను ప్రతి లెక్కను ప్రతి ఆధారాన్ని ప్రజల ముందు ఉంచాలని గుర్తుకు చేశారు.ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజా పాలనలో ప్రజాప్రతినిధులు సభలపై నీతి రాగాలను తలపించే విధంగా స్వరాలంకరణంతో పాటలు పాడినట్లుగా ఆలపిస్తున్నారన్నారు.ఇదెక్కడి మాయదారి ప్రభుత్వాలో తెలియదు గాని నాయకులు పాలకులు అంతా ఒకటే శాసిస్తుండటమే తప్ప సాయపడ్డది ఎక్కడ లేదన్నారు.ఐదు పైసలు పేదలకు సాయం చేసి ఐదు వేల కోట్ల రూపాయలు సంపన్నులకు సాయం చేయడం కూడా ప్రభుత్వ గొప్పతనంల ప్రచారాలు చేసుకుంటూ ఉండడం నాయకుల అవివేకతనానికి నిదర్శనమన్నారు.పేదలకు చేసే చిన్న సాయం దేశమంతా ప్రచారం చేస్తున్నారు గాని ధనవంతులకు ధన వ్యయాలను రుణాల రూపంలో మాఫీ చేస్తూ ఎవ్వరికీ తెలియకుండా ఎంతో జాగ్రత్త పడుతున్నారన్నారన్నారు.రాష్ట్ర సంపదను రాజుల పాలు చేస్తూ బీద రాష్ట్రమంటున్నారు గానీ గతంలో చేయబడ్డ అప్పులకు పరిపాలనకు ప్రజలకు జరిగిన మేలుకు నేడు చేయబడుతున్న అప్పులకు పరిపాలనకు ప్రజలకు చేపడుతున్న మేలుకు ఎంత వ్యత్యాసం ఉందో ప్రభుత్వం గణంకాలతో సహా ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.అప్పు పుట్టడం లేదంటూ స్వయాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతుండడం దానికి తోడు వేలకోట్ల రూపాయల అప్పులను మాఫీ చేస్తుండడం ఏమైనా అర్థం ఉందా అంటూ అడిగారు.ప్రజాధనాన్ని తలో ఇంత పంచుకుంటూ వేలకోట్ల రూపాయలంటే ప్రభుత్వానికి పెంకాసులతో సమానంగా మారిపోయిందన్నారు.అంతా మాఫీ చేస్తూ ఎవ్వడేం అనుకున్నా పట్టించుకోకండటూ ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకు పోతుందన్నారు.గుమ్మికాడున్న దొరలంతా ప్రభుత్వ సొమ్మును తలోయింత లాక్కుంటూ గుంజుకుంటున్నారన్నారు. సాధారణ ప్రజలకు ఆర్థిక భారాన్ని తీర్చడంలో తప్పులేదు గాని విలువైన పరిశ్రమలకు యజమానులైన సంపన్నులను ధనవంతులను ప్రభుత్వాలు అప్పుల పేరున అక్కున చేర్చుకొని రుణాలు మాఫీ చేస్తూ తెలంగాణ సంపదను తెలంగాణ సిరిసంపదలను సంపన్నులకు దోచిపెడుతూ తెలంగాణ ఖజానాను కాజేస్తుండడం ప్రభుత్వానికే తెలియాలన్నారు.ముఖ్యమంత్రికి ఆర్థిక మంత్రికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు మున్సిపల్ అధికారులకు బ్యాంకు మేనేజర్లకు తెలియకుండా వేల కోట్ల రూపాయలు ఎలా మాఫీ చేయబడుతున్నాయో తెలంగాణ ప్రజలారా ఇకనైనా కళ్ళు తెరుచు కొండంటూ మేల్కొల్పారు. నిసిగ్గుతనంతో నిరుపేదలను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వాలు చేస్తున్న పెద్ద తప్పుగా భావించాలన్నారు.ప్రజలను మోసగించిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం నిలబడవని గుర్తుంచుకోవాలన్నారు.

# సింగరేణి కార్మికుల కష్టానికి, వారి శ్రమకు, వారి త్యాగాలకు వెలకట్టలేం

మొదటి పేజీ తరువాయి



కోట్లు పర్మినెంట్ కార్మికులకు బోనస్ కోసం కేటాయించాం. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు గత ఏడాది రూ.5000 బోనస్ అందించాం.అని ఈసారి కాంట్రాక్టు కార్మికులకు రూ.5500 బోనస్ అందిస్తున్నాం,అని సీఎం చెప్పారు. ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన గనులను కూడా సింగరేణికి అప్పగించేలా చూడాలని కార్మికులు కోరారు. ఆ దిశగా కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. కార్మికులకు దీపావళికి కూడా బోనస్ ప్రకటిస్తాం.అని సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు,సింగరేణి పరివాహక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే లక్ష్యం

**వరంగల్‌లో వైద్య శిబిరాలు**
**డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్**



**వరంగల్ జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం భాగంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కీర్తి నగర్‌లో సోమవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాన్ని కుష్టు నియంత్రణ అధికారి డా. మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ పర్యవేక్షించారు. డా. మోహన్ సింగ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిరంతరంగా కొనసాగాలని సూచించారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ పక్షం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశించిన ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వీటిలో అధిక రక్తపోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు, రక్తదాన శిబిరాలు కూడా ఉంటాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులపాటు మహిళల ఆరోగ్య శిబిరాలు, రక్తహీనత నివారణపై అవగాహన కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులకు స్క్రీనింగ్ పరీక్షలు, ప్రైవేట్ డాక్టర్ల అసోసియేషన్ సహకారంతో శిబిరాలు, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ వంటి ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు. యుక్తవయస్కులైన అమ్మాయిలకు రక్తహీనత నివారణ చర్యలపై అవగాహన కల్పించాలి. షెడ్యూల్ ప్రకారం జిల్లాలో అన్ని చోట్ల వైద్య శిబిరాలు జరుగుతాయి. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం అన్ని విభాగాలు సహకారం అందించాలి. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి డా. మోహన్ సింగ్, నేత్ర వైద్య నిపుణులు డా. దేవేందర్, డా. స్వప్న, ఆర్‌బీఎస్‌కే వైద్యులు డా. గోవర్ధన్, స్థానిక వైద్యాధికారి డా. మోహి హుస్సేన్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆప్టోమెట్రిక్ ఉదయ్ కిరణ్, సీఓ వైకుంఠం సిబ్బంది పాల్గొన్నారు.

# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

**చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జిషీట్**
**అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్**
**ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం**

**అమరావతి,సెప్టెంబర్ 22(జై భీమ్ న్యూస్):**

పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్టు- జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటు-ందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత -టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని.. వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.



# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

**పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.ద

# జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఎదురుదెబ్బ

**ఇడి కేసు కొట్టేయాలన్న పిటిషన్ తిరస్కరణ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(జై భీమ్ న్యూస్):**

మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కుఎదురుదెబ్బ తగిలింది. తనపై ఉన్న రూ.215 కోట్ల ఈడీ కేసును కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో ఆమె పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇదీ నేపథ్యం... ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఈడీ నిందితురాలిగా పరిగణించిన సంగతి తెలిసిందే. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు- వార్తలు వచ్చాయి. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు-, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్.. ఇలా దాదాపు రూ.10కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు- ఈడీ దర్యాప్తులో గుర్తించింది.

# యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**జై భీమ్ న్యూస్ వరంగల్**

మేరా యువ భారత్ వరంగల్ ఉమ్మడి జిల్లాలు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు మేరా యువ భారత్ మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తి గల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను యువజన సంఘాల ప్రతులను తీసుకొని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల మేరా యువ భారత్ కార్యాలయంలో ఈ నెల అనగా సెప్టెంబర్ 27 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు మరిన్ని వివరాల కొరకు 0870- 29 58776 సంప్రదించండి.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 22(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు- సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గ్రామాలలో అంతరాష్ట్ర దొంగలు, అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు సమాచారం

కమలాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఈ హరికృష్ణ





**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అంతరాష్ట్ర దొంగలు, అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు సమాచారం లభించిందని పోలీస్ ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్లు, ఒంటరిగా నివసించే వృద్ధులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే 100 నెంబర్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

**పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి..**

దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళే వారు ఇళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దొంగతనాల నివారణలో భాగంగా ప్రతి గ్రామంలో ఆటోల్లో మైక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది అని కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ హరికృష్ణ తెలిపారు.

## షాదీ ముబారక్ - కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ అంబేద్కర్ భవనంలో సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ 135 మంది లబ్ధిదారులకు రూ.1,35,15,600 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. 128 మంది లబ్ధిదారులకు రూ.43,28,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. 262 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి%-%సంక్షేమ పథకాలను రెండు కళ్లుగా ముందుకు నడిపిస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై వడ్డీలు కడుతనే, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని వస్పష్టం చేశారు. కాంగ్రెస్ నిజమైన పేదల ప్రభుత్వం అని, బడుగు%-%బలహీన వర్గాలకు అండగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తోందని డా. కడియం కావ్య తెలిపారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. వరంగల్‌లో గత ఇరువై ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పాలనలో ఒక్కొక్కటిగా పూర్తి అవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సమతౌల్యంగా ముందుకు సాగడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 157 వినతులు స్వీకరణ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల వినతులను స్వీకరించారు. మొత్తం 157 వినతులు స్వీకరించబడ్డాయి. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దార్ లు ఇక్బాల్, చల్లా ప్రసాద్, బావు సింగ్, మారపాక సురేష్ లతో పాటు ఇతర మండలాల ఎమ్మార్వోలు, జిల్లా అధికారులంతా పాల్గొన్నారు.

# దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

గడిచిన ఏడాది కాలంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాలు, సాధించిన విజయాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. సింగరేణి కార్మికులకు బోనస్ అందించాలన్న అంశంపై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు ఇతర మంత్రులు, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, సింగరేణి లాభాల్లో 34 శాతం మేరకు 819 కోట్ల రూపాయలను బోనస్‌ను ప్రకటించారు. తాజాగా ప్రకటించిన బోనస్ వల్ల ప్రతి కార్మికుడికి 1,95,610 రూపాయల చొప్పున ప్రయోజనం చేకూరనుంది. గతేడాది తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ. 5 వేల చొప్పున బోనస్ అందజేయగా, ఈసారి రూ. 5,500 చొప్పున బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పన్నులు పోగా సింగరేణి 6,394 కోట్ల మేరకు లాభాలను గడించగా, అందులో సింగరేణి సంస్థ విస్తరణకు 4,034 కోట్లు కేటాయించారు. మిగిలిన 2360 కోట్లను వివిధ రూపాల్లో కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించడంతో పాటు, అందులో 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. మొత్తంగా దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. దసరా పండుగను పురస్కరించుకుని ఈ బోనస్ ప్రకటించగా దీపావళి పండుగ సందర్భంలో బోనస్‌కు సంబంధించి మరో ప్రకటన చేస్తామని తెలియజేశారు. సింగరేణి అభివృద్ధిలో సహకరించిన కార్మిక సంఘాలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి (సింగరేణి) కార్మికుల త్యాగం, శ్రమ, చరిత్ర ఎప్పటికీ మరువలేమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న దశలో బొగ్గు ఉత్పత్తిని స్తంభింపజేసి ఆనాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణలో వారి భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని చెప్పారు. బొగ్గు గనుల ద్వారా సింగరేణి మొత్తం జాతికే వెలుగులు అందిస్తోందని, దేశంలో పరిశ్రమలు లాభసాటిలో నడుస్తున్నాయంటే కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచాలని నిర్ణయించామని అన్నారు. శ్రమ శక్తిని నమ్ముకున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచడంతో పాటు సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు, విస్తరణ కార్యక్రమాలు, కార్పొరేట్ రంగంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్మికుల సంక్షేమం, అభివృద్ధి సాధించే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థ కార్పొరేట్ రంగంతో పోటీ పడి తలెత్తుకునేలా భవిష్యత్తు పెట్టుబడులు, ప్రణాళికలతో ముందుకు వెళ్లే విషయంలో కార్మిక సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గారు, ఇతర మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. గత ప్రభుత్వ హయాంలో టెండర్లలో పాల్గొనకపోవడం వల్ల కోల్పోయిన రెండు గనులను తిరిగి సింగరేణి ఆధ్వర్యంలోకి తీసుకొచ్చే విషయంలో అన్ని మార్గాలను అన్వేషిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంతో సింగరేణి కూడా పోటీ పడుతుందని, ఆయాచిత లబ్ది కోసం ప్రయత్నించడం లేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. సింగరేణి మనుగడ, లాభాల ఆర్జన, ప్రపంచంతో పోటీ పడటం వంటి కీలక అంశాలపై కార్మికులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమాలోచనలు చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు పోతామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో రాష్ట్రం దాదాపు 7 వేల కోట్ల మేరకు ఆదాయం కోల్పోతోంది. ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. జీఎస్టీ (జి.ఎస్.టీ) సవరణలతో ఏర్పడిన వ్యత్యాసాన్ని పూరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తారని చెప్పారు. మీడియా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , గడ్డం వివేక్ వెంకటస్వామి , సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , షబ్బీర్ అలీ , హర్కర వేణుగోపాలరావు , ఎంపీలు పోరిక బలరాం నాయక్ , రామసహాయం రఘురామిరెడ్డి , సింగరేణి ప్రాంత ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సింగరేణి కాలరీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మీడియా సమావేశంలో ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




మేడారం పర్యటనకు ముందు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి : మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేపు మేడారం జాతరకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో, ప్రజలకు ముందుగా క్షమాపణ చెప్పి తరువాతే మేడారంలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి సహా ముగ్గురు మంత్రులు బతుకమ్మను అవమానించారని ఆరోపణలు చేశారు. సద్దుల బతుకమ్మ, సజ్జల బతుకమ్మ" అంటూ వ్యాఖ్యలు చేయడం ద్వారా మహిళల సాక్షిగా అవమానం జరిగిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఇచ్చిన బతుకమ్మను కించపరచినందుకు సీఎం, మంత్రులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్.

**రైతుల సమస్యలు యూరియా కోసం క్యూలైన్‌లు..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇవాళ 250 చోట్ల రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఒక్కరోజే లక్షన్నర మంది పైగా రైతులు ఎరువుల కోసం ఎదురుచూశారని వ్యాఖ్య. వారం పది రోజుల తర్వాత యూరియా ఇస్తే ఉపయోగం ఏమిటి అని ప్రశ్న. యూరియా బ్లాక్ మార్కెట్‌పై ప్రభుత్వం ఎలాంటి సమీక్ష పెట్టలేదని విమర్శ.

**దిగుబడి తగ్గుదల.. నష్టపరిహారం డిమాండ్**


ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంట దిగుబడి 50% వరకు తగ్గిందని ఆరోపణ. వరంగల్ గ్రెయిన్ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు చేయక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రైతులకు రూ.25 వేల సబ్సిడీ రూపంలో నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్. గతంలో కేసీఆర్ స్వయంగా పరిశీలించి పరిహారం ఇచ్చిన ఉదాహరణ గుర్తు చేశారు.

**పెండింగ్ బకాయిలు.. విఫలమైన హామీలు**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 275 కోట్ల పంట బోనస్ ఇంకా పెండింగ్‌లో ఉందని ఆరోపించారు. రుణమాఫీ కేవలం 46% మాత్రమే జరిగిందని విమర్శించారు. మేడారం జాతర సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు కాలేదని తెలిపారు. కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని ఆరోపణ. గ్రామీణ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని అన్నారు. దేవాదుల ఫేజ్ 3లో భాగంగా రామప్పను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు. రామప్ప లక్నవరం నుంచి జంపన్న వాగుకు గోదావరి నీళ్లు ఇచ్చేలా ప్రణాళిక ఉందని తెలిపారు. రాబోయే జాతరకు జంపన్న వాగు ద్వారా మేడారంకు గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, సల్వాజీ రవీందర్ రావు, రెంటాల కేశవ రెడ్డి, శరత్ చంద్ర, సారయ్య, పెరికారి శ్రీధర్ రావు, విజయ్ రెడ్డి, శ్రీకాంత్ చారి, చాగంటి రమేష్, గౌస్, దేవమ్మ, సారిక తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 28 మందిపై చర్యలు

వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 28 మంది వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టీ. సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించబడ్డాయి. కోర్టులో విచారణకు హాజరైన వారిలో 10 మంది వ్యక్తులకు మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం 2 రోజుల జైలు శిక్ష విధించి హుజూరాబాద్ సబ్ జైలుకు పంపించారు. 18 మందికి కలిపి రూ.24,500 జరిమానా విధించారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 2 మందికి రూ. 800 జరిమానా విధించారు. అనంతరం నునావత్ వసుందర్ (మట్వాడా), చిట్టపల్లి గొల్లపూడి (సమ్మయ్య నగర్), గుగులోత్ రాజు (కొమ్మల), వంకుడొత్ మహేందర్ (గీసుగొండ), సుక్కు యేసు (రెడ్డిపాలెం), కలకొండ రమేష్ (కాజిపేట్), కురెల్లి నరేష్ (ఇనుగుర్తి, కేసముద్రం), శివరాత్రి ఎల్లయ్య (సన్నూర్, రాయపర్తి), గోయిండ్ల ప్రశాంత్ (అంబాల), జన్ను సుష్మన్ (పైడిపల్లి) లకు జైలు శిక్ష విధించారని, ప్రజల ప్రాణరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి డ్రైవింగ్ నిర్లక్ష్యంపై కఠిన చర్యలు కొనసాగుతాయని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. సుజాత తెలిపారు.

## ప్రాంతీయ క్విజ్‌లో తెలంగాణ ప్రతిభ - జాతీయ స్థాయికి కడిపికొండ విద్యార్థిని ఎంపిక

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హెచ్ఐవి/ఎయిడ్స్, టీబీ, మలేరియా, హెచ్.బి.ఎస్ ఎజి, హెచ్.సి.వి, ఇతర ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించేందుకు నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రం పాట్నాలోని బాపు టవర్‌లో 8 రాష్ట్రాల విద్యార్థుల మధ్య నిర్వహించిన రీజినల్ క్విజ్ కాంపిటీషన్ లో తెలంగాణ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హనుమకొండ గవర్నమెంట్ హై స్కూల్, కడిపికొండ విద్యార్థిని చి. మాటేటి దీక్ష పోటీలో ప్రథమ స్థానాన్ని సాధించి, నాగాలాండ్‌లో జరగనున్న జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక అయ్యింది. ప్రథమ బహుమతిని నేహా సింగ్ ఐఏఎస్ (ఓ ఎస్ డి - హెల్త్, పాట్నా) విద్యార్థినికి బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య, అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్మోహన్ రావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# భద్రకాళి దేవస్థానంలో శరన్నవరాత్రుల వైభవంగా ఆరంభం





రామల సునీత
కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానంలో 2025 విశ్వావసు నామ సంవత్సర శరన్నవరాత్ర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్థన చేసి, పంచామృతాలు, ఔషధ ద్రవ్యాలు, పల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూర్ణాభిషేకం నిర్వహించారు. అనంతరం హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య జ్యోతిప్రజ్వలన చేసి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. వీరికి ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు ఘనస్వాగతం పలికారు. సోమవారం భేరీ పూజ అనంతరం ద్వజారోహణం జరిపారు. అమ్మవారు బాలాత్రిపురసుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి, ఉదయం వృషభవాహన సేవ, సాయంకాలం మృగవాహన సేవలో ఊరేగారు. వాహనసేవల దర్శనంతో భక్తులకు ధర్మనిబద్ధత, మనోనిగ్రహం, కుండలినీ శక్తి జాగృతి వంటి ఫలితాలు కలుగుతాయని భద్రకాళి శేషు వివరించారు. సోమవారం ఉభయదాతలైన బాసాని విశ్వప్రకాశ్–శోభ దంపతులు, బాసాని సాయి వీక్షిత్ రాజ్–డాక్టర్ నిహంతి దంపతులు, దొంతుల కృష్ణారెడ్డి–సుధా దంపతులు, తోట కిరణ్ కుమార్–కీర్తి దంపతులు, మహేష్ జాజు–భావన జాజు దంపతులు, దేవరాజ్ బజాజ్–సుశీల దంపతులు తదితరులకు అమ్మవారి శేషవస్త్రములు, ప్రసాదములు అందజేశారు. ఆలయంలో ప్రత్యేక యాగాలు ప్రారంభమయ్యాయి. శతచండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, దశమహావిద్య యాగం, సరస్వతి యాగం మొదలైన పూజలు దాతల సంకల్పంతో కొనసాగుతున్నాయి. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

## ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి





**జై భీమ్ న్యూస్ వరంగల్**

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు నర్సంపేట ఉమారాణి జడ్పీ సీఈఓ మరియు డిఆర్డిఓ ఇంచార్జ్ రామ్ రెడ్డి ,హౌసింగ్ పి.డి గణపతిల , జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి తో కలసి ప్రజావాణి నిర్వహించారు. జిల్లా లోని వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై 112 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.రెవెన్యూ శాఖ 45, పి.డి హౌసింగ్ 10, జి.డబ్ల్యూ.యం.సి వరంగల్ 19 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించినవి 38 దరఖాస్తులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని, సమస్య పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని దరఖాస్తు దారునికి అర్థం అయ్యేలా చెప్పాలని ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ నీరజ, డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, వరంగల్ ఖిల్లా వరంగల్ తహసిల్దార్లు శ్రీకాంత్,ఇక్బాల్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ మరియు సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## కొబ్బరి బోండాల లారీ బోల్తా

**సూర్యాపేట,సెప్టెంబర్ 22(జై భీమ్ న్యూస్):**

సూర్యాపేటమండలం రాయన్నగూడ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు కొబ్బరిబోండాల లోడుతో వెళ్తున్న లారీ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో రోడ్డుపై కొబ్బరిబోండాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానికులు, చుట్టు-పక్కల గ్రామాల ప్రజలు కొబ్బరి బోండాల కోసం ఎగబడ్డారు. బస్తాలు, సంచుల్లో అందినకాడికి ఎత్తుకెళ్లారు. అటు-గా రోడ్డుపై కార్లలో వెళ్తున్న వారు కూడా కొబ్బరికాయలు తీసుకెళ్లారు. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని లారీ డ్రైవర్ వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో లారీని తీసి రోడ్డు క్లియర్ చేశారు.

## చంద్రమౌళికి ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ పురస్కార్ అవార్డు!



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

న్యూఢిల్లీలో ని ఫ్రెండ్షిప్ ఫోరం సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ ఉద్యోగి రతన్ అవార్డు 2025 సంవత్సరానికి గాను తెలంగాణలో హనుమకొండ వడ్డేపల్లి పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళికి ఇవ్వడం జరిగింది. అవార్డు బంగారు పతకం తో పాటు సర్టిఫికెట్ ఇచ్చినారు. ఈ అవార్డు దేశవ్యాప్తంగా అకాడమిక్ రంగాల్లో విశేష సేవలు చేసిన వారికి ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డు కు తెలంగాణ నుండి వరంగల్ కు చెందిన ఆచార్య చంద్రమౌళికి రావడం జిల్లాకే గర్వకారణం. అవార్డు వచ్చినందుకు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## గ్రామాల రక్షణ మనందరి బాధ్యత

హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ వి. చేరాలు

అప్రమత్తంగా ఉండాలని హసన్‌పర్తి పోలీసులు విజ్ఞప్తి

**హన్మకొండ జిల్లా (హసన్‌పర్తి) జై భీమ్ న్యూస్**

ఇటీవలి కాలంలో ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్తులు చురుగ్గా తిరుగుతున్నట్లు గుర్తించబడిందని హసన్‌పర్తి పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**పోలీసులు పేర్కొన్న జాగ్రత్తలు:**

రాత్రివేళల్లో ఇళ్ల తలుపులు, కిటికీలు బిగించి ఉంచాలి. విలువైన వస్తువులను బహిరంగ ప్రదేశాల్లో నిర్లక్ష్యంగా వదిలిపెట్టరాదు. కొత్తగా పరిచయం అయిన వ్యక్తులపై పూర్తిగా నమ్మకం ఉంచకూడదు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. పొరుగువారితో పరస్పర సహకారం పెంచుకొని, అనుమానాస్పద విషయాలను పంచుకోవాలి. అలాగే గ్రామాల్లో భద్రతా చర్యల భాగంగా ప్రతి గ్రామంలో యువకులు నాలుగు టీమ్‌లుగా ఏర్పడి, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు గస్తీ తిరగాలని పోలీసులు సూచించారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనబడితే స్వయంగా ఎదుర్కొనకూడదని, వెంటనే 100కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు సహకరిస్తేనే నేరాలను అరికట్టడం సాధ్యం అవుతుంది. గ్రామాల రక్షణ మనందరి బాధ్యత అని హసన్‌పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ వి. చేరాలు స్పష్టం చేశారు.



## క్రైమ్స్ అదనపు డీసీపీగా బాలస్వామి బాధ్యతలు స్వీకరణ

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కొత్త నియామకం




**వరంగల్ జైభీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్, ఆపరేషన్ విభాగానికి నూతన అదనపు డీసీపీగా జి. బాలస్వామి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో వరంగల్ ట్రాఫిక్ ఏసీపీగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన బాలస్వామి, తన అనుభవం, కృషితో కొత్త విభాగంలో కూడా చక్కటి ఫలితాలను అందిస్తారనే నమ్మకాన్ని కమిషనరేట్ వర్గాలు వ్యక్తం చేశాయి.

## ఎంజీఎం ఆస్పత్రిలో జ్యోతిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

రక్త నిర్లక్ష్యంపై ఆగ్రహం నిమ్స్‌కి తరలించాలని వైద్యులకు ఆదేశం



**వరంగల్ జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్, అయోధ్యపురానికి చెందిన ఇలాసారపు జ్యోతి (17) తీవ్ర జ్వరంతో ఈ నెల 17న ఎంజీఎం ఆస్పత్రిలో చేరారు. వైద్యులు రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి రావడంతో రక్త నమూనాలు పరీక్షించి రక్తహీనత కారణంగా అత్యవసర రక్తమార్పిడి చేయాలని సూచించారు. అయితే ఓ పాజిటివ్ స్థానంలో పొరపాటున బి పాజిటివ్ రక్తం ఎక్కించినట్లు బయటపడింది. ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సోమవారం ఆస్పత్రికి వెళ్లి జ్యోతిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. పలుసూచనలు చేరిన ఎమ్మెల్యే నాగరాజు.. మెరుగైన చికిత్స కోసం జ్యోతిని తక్షణమే హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని ఆదేశించారు. నిర్లక్ష్యానికి పాల్పడిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బాధితురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ చేసి ధైర్యం నింపారు. ఈ సమావేశంలో ఎంజీఎం ఆర్ఎంఓ అశ్విన్, ఆస్పత్రి వైద్యులు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, గడ్డం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బస్తాల కోసం తోపులాటలో వృద్ధురాలికి గాయం

**ములుగు జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా తాడువాయి మండలం నార్లాపూర్ గ్రామంలో యూరియా బస్తాల పంపిణీ కేంద్రంలో తోపులాట జరిగింది. యూరియా కోసం వచ్చిన వృద్ధురాలు గాలిలో తోపులాటలో పడిపోవడంతో ఆమె చేతికి గాయమైంది. గాయపడ్డ వృద్ధురాలిని వెంటనే స్థానికులు సహాయం చేసారు. ఈ సందర్భంగా అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీసులు స్పందించి వృద్ధురాలిని సమీపంలో కూర్చోబెట్టి, తాగునీరు ఇచ్చి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రైతుల కోసం సరఫరా చేసిన యూరియా బస్తాల తక్కువతనం వల్ల తోపులాటలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



# నేడే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం పర్యటన

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నడుంబిగించింది. ఇంతకాలం మేడారం జాతరకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసేవి. జాతర నిర్వహణపై సమీక్షకు సైతం గతంలో ముఖ్యమంత్రులు పెద్దగా శ్రద్ధ చూపేవారు కాదు. తొలిసారిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం రోజు మేడారం క్షేత్ర స్థాయి సందర్శనకు సీఎం వెళు తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయికి వెళ్లి జాతరకు ముందే ఏర్పాట్ల ప్రణాళిక, ప్రతిపాదనలను పరిశీలించటం ఇదే తొలిసారి. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళవారం మేడారంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం... బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం.. ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల్లో అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడైన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది. గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు వెళ్లడం... దర్శనాలతో సరిపుచ్చేవారు. మేడారం అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే సీఎం అధికారులను ఆదేశించారు. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వీకెండ్, సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.



# అప్పులు ఎగ్గొట్టిన కార్పొరేట్ల ఆస్తులు ఎందుకు జప్తు చేయరు?

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**


కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ కేంద్ర మంత్రి సుబ్బరామిరెడ్డికి చెందిన గాయత్రి ప్రాజెక్ట్స్ తీసుకున్న రూ. 8వేల కోట్ల పైచిలుకు అప్పుల్లో 70 శాతం మాఫీ చేసి.. 30 శాతం కడితే చాలునని బ్యాంకులు వన్ టైమ్ సెటిల్మెంట్ ఆఫర్ ఇచ్చాయి. అదేం మహాభాగ్యం కట్టేసి.. క్లీన్ గా బయటకు వచ్చి మళ్లీ వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ఆ సంస్థ రెడీ అయిపోతుంది. కానీ ఇక్కడ అసలు సమస్య ఏమిటంటే .. వారి ఆస్తుల్ని జప్తు చేసి ఎందుకు వేలం వేయరు అన్నదే.

**వేల కోట్లు ఎటు పోతాయి.. బినామీల ఖాతాల్లోకి తప్ప ?**

గాయత్రి ప్రాజెక్టు రుణాలు తీసుకున్నది లాటరీలు ఆడటానికి..పార్టీలు చేసుకోవడానికి కాదు. నిర్దిష్టమైన ప్రాజెక్టుల కోసమే రుణాలు ఇచ్చారు. ఆ సంస్థ చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చారు. వాటిని కట్టి ప్రభుత్వం నుంచి రావాల్సింది తీసుకుని ఉంటారు. అలాగే టోల్ గేట్లు పెట్టుకుని వసూలు చేస్తున్నారు. మరి ఆ డబ్బులను బ్యాంకులకు ఎందుకు చెల్లించలేదు?. వాటిని ఇతర బినామీ ఆస్తులు పెంచుకుని.. అసలు కంపెనీని మాత్రం దివాలా తీయించారు. ఇప్పుడు ఆ కంపెనీ రుణాలను అణాకాణీలు కట్టి మాఫీ చేయించుకుంటున్నారు.

వేల కోట్లు ఎగ్గొడుతున్న కార్పొరేట్లు %-% మళ్లీ మళ్లీ రుణాలు

ఒక్క సుబ్బరామిరెడ్డి కాదు..కార్పొరేట్లు అందరిదీ ఇదే దారి. అదానీ కంపెనీలకూ ఇలా రుణాల రీస్ట్రక్చరింగ్ చేసి.. చివరికి వన్ టైమ్ సెటిల్మెంట్ చేసిన దాఖలాలు ఉన్నాయి. వీరు మాత్రమే కాదు.. కొన్ని వేల కోట్లు ఇలా రైటాఫ్ చేస్తున్నట్లుగాఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. వీరందరికీ మళ్లీ మళ్లీ కొత్త కంపెనీల ద్వారా రుణాలు వస్తూనే ఉన్నాయి. చివరికి అనిల్ అంబానీనే తీసుకుంటే.. ఆయనకు ఇప్పటికీ వేల కోట్లు ఆస్తులు ఉంటాయి. కానీ దివాలా కేటగిరీలో చేర్చిరైటాఫ్ చేయడం తప్ప మరో మార్గం అనుకుంటూ ఉంటారు.



**వాళ్లను అరెస్టు చేసే చట్టాలు తేవాలి!**

ఈ కార్పొరేట్లు వ్యక్తిగతంగా ఏమీ చేయరు. కంపెనీల పేరు మీద చేస్తారు. ఆస్తుల్ని బినామీల మీద ఉంచుకుంటారు. బ్యాంకులకు డబ్బులు చెల్లించకపోతే ఆ కంపెనీలే బాధ్యులవుతాయి కానీ వ్యక్తిగతంగా కారు. అందుకే వారి ఆస్తులు వారి వద్దే ఉంటున్నాయి. మోసపోతోంది బ్యాంకులు. అంటే వారి వద్ద డిపాజిట్లు చేస్తున్న ప్రజలే . ఈ కార్పొరేట్లకు దందాకు ఎప్పుడు అడ్డుకట్ట పడితే అప్పుడే ఆర్థిక నేరాలు తగ్గుతాయి. చైనాలో బ్యాంకుల రుణాలు ఎగ్గొట్టినందుకు కఠిన శిక్షలు వేస్తారు. అందుకే అక్కడ అర్థిక నేరాలు ఉండవు. కానీ ఇక్కడ బ్యాంకులకు డబ్బులు ఎగగొట్టడం కార్పొరేట్లకు ఓ వ్యాపార విజయంగా మారింది. ఒక్క సుబ్బరామిరెడ్డి కాదు..కార్పొరేట్లు అందరిదీ ఇదే దారి. అదానీ కంపెనీలకూ ఇలా రుణాల రీస్ట్రక్చరింగ్ చేసి..

చివరికి వన్ టైమ్ సెటిల్మెంట్ చేసిన దాఖలాలు ఉన్నాయి. వీరు మాత్రమే కాదు.. కొన్ని వేల కోట్లు ఇలా రైటాఫ్ చేస్తున్నట్లుగాఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. వీరందరికీ మళ్లీ మళ్లీ కొత్త కంపెనీల ద్వారా రుణాలు వస్తూనే ఉన్నాయి. చివరికి అనిల్ అంబానీనే తీసుకుంటే.. ఆయనకు ఇప్పటికీ వేల కోట్లు ఆస్తులు ఉంటాయి. కానీ దివాలా కేటగిరీలో చేర్చిరైటాఫ్ చేయడం తప్ప మరో మార్గం అనుకుంటూ ఉంటారు.

**వాళ్లను అరెస్టు చేసే చట్టాలు తేవాలి!**

ఈ కార్పొరేట్లు వ్యక్తిగతంగా ఏమీ చేయరు. కంపెనీల పేరు మీద చేస్తారు. ఆస్తుల్ని బినామీల మీద ఉంచుకుంటారు. బ్యాంకులకు డబ్బులు చెల్లించకపోతే ఆ కంపెనీలే బాధ్యులవుతాయి కానీ వ్యక్తిగతంగా కారు. అందుకే వారి ఆస్తులు వారి వద్దే ఉంటున్నాయి. మోసపోతోంది బ్యాంకులు. అంటే వారి వద్ద డిపాజిట్లు చేస్తున్న ప్రజలే ఈ కార్పొరేట్లకు దందాకు ఎప్పుడు అడ్డుకట్ట పడితే అప్పుడే ఆర్థిక నేరాలు తగ్గుతాయి. చైనాలో బ్యాంకుల రుణాలు ఎగ్గొట్టినందుకు కఠిన శిక్షలు వేస్తారు. అందుకే అక్కడ అర్థిక నేరాలు ఉండవు. కానీ ఇక్కడ బ్యాంకులకు డబ్బులు ఎగగొట్టడం కార్పొరేట్లకు ఓ వ్యాపార విజయంగా మారింది.

# పిడుగు పడి పాతికేళ్ల యువకుడు మృతి

### చంద్రయ్యపల్లి గ్రామంలో విషాదం

**వరంగల్ జిల్లా (దుగ్గొండి) జై భీమ్ న్యూస్**

దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో పిడుగు పడి యువకుడు ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోని తమ వ్యవసాయ క్షేత్రంలో పనులు చేస్తూ ఉన్న సమయంలో వర్షం కారణంగా ఉరుములు, మెరుపులు విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలో గ్రామానికి చెందిన మొద్దు రాకేష్ ముదిరాజ్ (25)పై పిడుగు పడి అక్కడికక్కడే మరణించాడు. రాకేష్ తన తల్లిదండ్రులతో కలిసి పొలంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా ఈ ఘటన చోటు చేసుకోవడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పిడుగుపాటుకు బలైన రాకేష్ మరణంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరై పోయారు. “చేతికింది నా కొడుకు కళ్లెదుటే పోయాడు” అంటూ విలపిస్తున్న తల్లిదండ్రుల గుండె చీల్చే ఆర్తనాదాలు విన్నవారిని కంటతడి పెట్టించాయి.

**శోకసముద్రం మునిగిపోయిన కుటుంబం..**

పెద్ద కుమారుడిని కోల్పోయిన కుటుంబం పూర్తిగా విషాదంలో మునిగిపోయింది. రాకేష్ మరణ వార్త తెలిసిన క్షణాల్లో బంధుమిత్రులు, గ్రామస్తులు ఆ కుటుంబ ఇంటికి తరలివచ్చి పరామర్శించారు. క్షణాల్లో ప్రాణాలు కోల్పోవడం గ్రామస్తులందరినీ కలవరపరిచింది. గ్రామమంతా కన్నీటి పర్యాయమైపోయింది. రాకేష్ మృతి విన్న స్నేహితులు, యువతీ యువకులు తట్టుకోలేకపోతున్నారు. ఆ గ్రామంలో మౌనం అలుముకుంది.



# జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ

### అటవీ భూముల కేటాయింపు
### కోర్టు కేసులు పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలి
### సీ.ఎం ఏ.రేవంత్ రెడ్డి






**జై భీమ్ న్యూస్ వరంగల్**

సోమవారం డా. బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్. అండ్. బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సి.ఎస్ రామకృష్ణా రావు, ఆర్.అండ్.బి కార్యదర్శి వికాస్ రాజ్ లతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనులు వేగవంతం చేయుటపై ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ముఖ్య మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ నుండి అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఫారెస్ట్ అధికారి అనుజ్ అగర్వాల్, , నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ మరియు ఎన్.హెచ్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 176.52 హెక్టార్లలో భూమి అవసరం ఉందని, దానిలో 147.30 ఎకరాల భూ సేకరణ పూర్తి అయిందని, 29.22 హెక్టార్ల పెండింగ్ ఉందని ,12.84 హెక్టార్లు భూ సమస్య ఉందని,5.19 ఎకరాలు అవార్డింగ్ అయి భూమి రాశి పోర్టల్ లో అప్లోడ్ చేయవలసి ఉందని,11.19 ఎకరాలు తమరు ఆదేశాల మేరకు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఫణి కుమార్, కలెక్టరేట్ ఏ.వో విశ్వప్రసాద్, ఎన్.హెచ్ మేనేజర్ సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ 1 బి వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అభ్యంతరం

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

హెచ్ 1 బి వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్ తాజా నిర్ణయం అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న భారతీయులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, భారత్ అమెరికా దేశాల మధ్య సంబంధాల చరిత్రలో ఇలాంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు దశాబ్దాలుగా తోడ్పడుతున్న భారతీయ టెక్ నిపుణులు, ఇతర నైపుణ్యం కలిగిన కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం వెంటనే ఒక పరిష్కార మార్గాన్ని అన్వేషించాలని ముఖ్యమంత్రి అన్నారు. అమెరికా ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల తెలుగు టెక్ నిపుణులపై తీవ్ర ప్రభావం పడుతుందని ముఖ్యమంత్రి గారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే, భారతీయ నిపుణులు ఊహించని కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని, సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని గౌరవ ప్రధానమంత్రి శ్రీ.

# సామాన్య భక్తులకు దర్శన భాగ్యం

### క్యూర్ కోడ్ ద్వారా సమస్యలు ఆరా
### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ,సెప్టెంబర్22(జై భీమ్ న్యూస్):**

భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం ఏర్పాటు-చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయాలను... సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు సోమవారం ఆయన వినాయకుని గుడి ప్రారంభం నుంచి చిన్న ఇంద్రకీలాద్రి రాజగోపురం వరకు కాలినడకన సామాన్య భక్తుల క్యూలైన్ ద్వారా నడిచి వచ్చి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసి పిల్లలకు పాల లభ్యత, మంచినీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు- వంటి అంశాలను పరిశీలించారు. 15 నిమిషాలలో తాను నడక దారిన చిన రాజగోపురం చేరుకున్నానన్నారు. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనం కోసం జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు- బాగున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభమైన దర్శనం మధ్యాహ్నానికి 20,000 మంది పైగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. భక్తులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చాలా ఆహ్లాదకర వాతావరణంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం చేసుకుంటున్నారన్నారు. అదే సమయంలో విఐపి దర్శనాల కోసం ప్రత్యేకంగా కేటాయించిన సమయంలో మాత్రమే ప్రముఖులు కూడా వస్తూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇదే రీతిన సామాన్య భక్తుల సంతృప్తికర దర్శనమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సేవలందించాలని ఆదేశించారు.

# కీచక ఇర్ఫాన్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి

**దళిత మహిళపై హత్యాచార యత్నం %-% సంఘాల ఆందోళన**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళిత మహిళపై జరిగిన హత్యాచార యత్నంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితుడు యండి ఇర్ఫాన్పై ఇప్పటికీ కఠిన చర్యలు తీసుకోకుండా కేవలం బదిలీతో సరిపెట్టడం తీవ్ర నిర్లక్ష్యమని సంఘాలు మండిపడ్డాయి.

**డిమాండ్లు...**

నిందితుడిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. బదిలీ కాదు, తక్షణ సస్పెన్షన్ చేసి అరెస్ట్ చేయాలి. ప్రస్తుత విచారణ కమిటీపై నమ్మకం లేదని, న్యాయ నిపుణులచే స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. వారం రోజుల్లో తగిన చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. సంఘాల తరపున వినతిపత్రం. డీబీఎఫ్, జేఎంఎం, ఎంఆర్పియస్ ఆధ్వర్యంలో జరిగిన వినతిపత్ర కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబూరావు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్ తదితరులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కి వినతిపత్రం అందజేశారు.

కలెక్టర్ హామీ..

సంఘాల డిమాండ్లకు స్పందించిన జిల్లా కలెక్టర్ వారం రోజుల్లో పూర్తి విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ డెబ్బై తొమ్మిదో స్వాతంత్ర్య భారతంలో, డెబ్బై ఐదు సంవత్సరాల రాజ్యాంగం ఉన్నా, దళిత ఉద్యోగులకు, ముఖ్యంగా దళిత మహిళలకు కార్యాలయాల్లో భద్రత లేదు. నగరం మధ్యలో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ ఘటన జరగడం సభ్య సమాజానికి సిగ్గు." అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై వివక్షత, హక్కుల హరాసన రోజురోజుకు పెరుగుతుందంటూ మండిపడ్డారు.

**ఆందోళన హెచ్చరిక..**

వారం రోజుల్లో న్యాయం జరగకపోతే, రాష్ట్ర వ్యాప్తంగా కఠిన ఆందోళన చేపడతామని సంఘాలు స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో డా. మంద వీరస్వామి (కేయూ జాక్ చైర్మన్), అంకేశ్వరపు రాం చంద్ర రావ్ (మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు), బొర్ర సంపూర్ణ (డీబీఎఫ్ రాష్ట్ర మహిళా నేత), కొమ్ముల కరుణాకర్ (జిల్లా అధ్యక్షుడు), మేకల అనిత (జిల్లా ప్రధాన కార్యదర్శి), నమీండ్ల రవిందర్ (తెలంగాణ అంబేద్కర్ సంఘం), రవి కుమార్, అనిల్, మల్లం రాజ్ కుమార్, మాదాసి అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

# జక్కుల నాగరాజు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి మండల పరిధిలోని బైరాన్పల్లి గ్రామానికి చెందిన జక్కుల నాగరాజు నిన్న రాత్రి సమయంలో బైక్ ఆక్సిడెంట్స్ లో మరణించగా నేడు మృతదేహాన్ని ఎంజీఎం మార్చరీలో సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.. ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రెమిడీ నితిన్ రెడ్డి గడ్డం అరుణ్, కేతపాక భగత్, సౌరం చరణ్ తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలి : బసవపున్నయ్య

**బాధ్యతల్లో రాణించాలంటే జర్నలిస్టులు అధ్యయనం చేయాలి**



**వరంగల్ జై భీమ్ న్యూస్**

జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య స్పష్టం చేశారు. సోమవారం వరంగల్ శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు, జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి, మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలి, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి, జర్నలిస్టులకు త్వరలో ప్రభుత్వ అవార్డులు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. బసవపున్నయ్య – జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి. నాయకత్వం మారుతుందనే భయంతో కొందరు కమిటీలు పెడుతున్నారు. రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన కమిటీనే చెల్లుబాటు అవుతుంది". బొక్క దయాసాగర్ – జర్నలిస్టులు ప్రజల సమస్యలపై రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ. చంద్రశేఖర్ – వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. జీ. రఘు – జర్నలిస్టులకు ఇండ్లు, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నికలు..**

అధ్యక్షులుగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారిగా గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గడ్డం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, 15 మంది ఈసి సభ్యులు ఈ మహాసభల్లో రాష్ట్ర, జిల్లా స్థాయి పలువురు జర్నలిస్టు నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేని గొప్ప వేడుకలు బతుకమ్మ, దసరా పండుగలు







**జై భీమ్ న్యూస్ వరంగల్**

భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలి. గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నా దృష్టికి తీసుకురావాలన్న ఎమ్మెల్యే నాగరాజు ప్రజలకు అసౌకర్యం కలగకుండా పండుగలు శాంతియుతంగా, ఆనందంగా జరగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ప్రజలు సంతోషంగా పండుగలను జరుపుకునేలా కృషి చేయాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి అధ్యక్షతన వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల పరిధిలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి లి కేఆర్ నాగరాజు. అదే విధంగా హాసన్పర్తి ఎం.పీ.డీ.వో కార్యాలయ సమీపం లోని ట్రైనింగ్ సెంటర్ నందు హసన్పర్తి, ఐనవోలు మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ "సద్దుల బతుకమ్మ, దసరా పండుగలు తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప వేడుకలు. ప్రజలు భారీగా పాల్గొనే ఈ పండుగలకు సంబంధించి భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పండుగలు శాంతియుతంగా, ఆనందంగా జరగేలా చూడాలి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. ఈ సందర్భంగా అధికా రాలకు పలు సూచనలు సలహాలు చేశారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ప్రజలు సంతోషంగా పండుగలను జరుపుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు గారు స్పష్టం చేశారు. అలాగే గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నా దృష్టికి తీసుకురావాలనీ అన్నారు. ప్రతి 2 నుంచి 3 నెలల ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించుకొని గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుందాం..ఈ సమావేశంలో జెడ్పీ.సీ.ఈ.వో రామ్ రెడ్డి, డి.పీ.ఓ కల్పన, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఎం.పీ.డీ.వో లు శంకర్ నాయక్, వెంకటరమణ, కరుణాకర్ రెడ్డి, ఎం.వో రఘుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ధరలు మరింత ప్రియం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్22(జై భీమ్ న్యూస్):**

బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

**మేడిన్ ఇండియా మరింత బలోపేతం**

**స్వేదశీ వస్తువులనే వినియోగించాలి**

**జిఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,సెప్టెంబర్ 22(జై భీమ్ న్యూస్):**

జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ– వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ– వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ధి ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర–టె–రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కొక్కరిని ఏర్పాటు–చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ–లతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem STRUGGLE FOR JUSTICE TV సామాన్యుడి ఆయుధంగా

# పవన్ ఓజి ట్రైలర్ విడుదల



## కత్తితో కనిపించిన పవన్

పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు- తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' -ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ ÷-టసైలిష్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి  ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ- ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.  మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను... డిప్యూటీ- సీఎం అన్న విషయమే మర్చిపోయాను, అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్.ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ఓజి అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు,' అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీ-మ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.

# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

### 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిర్ ఎమోషన్

తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు- శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.



# వెంకీ, త్రివిక్రమం కాంబోలో మూవీ

### అక్టోబర్లోఓ రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్

వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజే వేరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు ఆల్‌టైమ్ ఎవర్‌గ్రీన్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో ఉంటాయి. ఇక ఈ ఇద్దరూ కలిసి కొత్త సినిమాకు ఫుల్ -టైం పనిచేయబోతున్నారని తెలిసిందే. వెంకీ 77 వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం స్వాతంత్ర్య దినోత్సవం  సందర్భంగా గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. తాజా కథనాల ప్రకారం వెంకీ 77 అక్టోబర్ మొదటి వారంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ కొనసాగనుందట. అంతేకాదు కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేయనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు వస్తున్నా..ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సీనియర్ నిర్మాత ఎస్ రాధాకృష్ణ తెరకెక్కించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్-టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించనున్నాడని తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు వెంకీ.



# దుల్కర్  నా బెస్ట్ ఫ్రెండ్

### కొత్తలోక హీరోయిన్ కళ్యాణి

మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ-వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు- వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

# తెలుగు రాకపోయినా
# పరదా ఆకట్టుకుంది

మలయాళ నటి దర్శన రాజేంద్రన్ తన ఎంపికలతో ఎప్పుడూ ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. భాష అడ్డంకి కాదని, మంచి కథ ఉంటే ఎక్కడైనా నటిస్తానని ఆమె స్పష్టం చేసింది. ఇటీ-వల అనుపమ పరమేశ్వరన్‌తో కలిసి నటించిన 'పరదా' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్శన, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ.. నాకు తెలుగు అస్సలు రాకపోయినా, పరదా స్క్రిప్ట్ నన్ను ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాలో నటించాను. భాషను తర్వాత నేర్చుకున్నా. మంచి కం-టె-ంట్ ఉన్న కథ వస్తే భాషతో సంబంధం లేదు. మొదట్లో ఒక భాష రాకపోతే అందులో నటించడం కష్టం అనుకున్నా. కానీ ఇప్పుడు అనిపిస్తోంది మంచి స్క్రిప్ట్ ఉంటే ఏ భాషలోనైనా చేస్తా అని తెలిపింది. అలాగే పాత్రల ఎంపిక పై తన అభిప్రాయం వెల్లడిస్తూ.. ఒకే రకమైన పాత్రలను పదే పదే చేయడం నాకు ఇష్టం లేదు. ఆలా చేస్తే నా నటనలో వైవిధ్యం ఉండదు. స్క్రిప్ట్ విన్నప్పుడు అది నాకు సుపరిచితంగా అనిపిస్తే అటు-వంటి పాత్రలను తప్పించుకుంటాను. కానీ కొత్తదనం ఉన్న ప్రత్యేకమైన పాత్రలు వస్తే మాత్రం వాటికి ఎప్పుడూ నో చెప్పలేనని చెప్పుకొచ్చింది. దర్శన వ్యాఖ్యలు ఆమెకు ఉన్న కథ పట్ల ఉన్న ఆసక్తి, భిన్న తను వెతుక్కునే తపనను చూపుతున్నాయి. దీంతో భవిష్యత్తులో ఆమె మరిన్ని విభిన్న భాషల్లో, విభిన్న పాత్రల్లో కనిపించే అవకాశం ఉందని చెప్పవచ్చు.

